# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 30-09-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు విజయనగరం జిల్లాలో రేపు నిర్వహించే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.**
2. **పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు.**
3. **దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా రాష్ట్ర మంత్రుల బృందం ఈరోజు కియా కార్ల పరిశ్రమను సందర్శించి ఆ సంస్థ ప్రతినిధులతో సమావేశమైయ్యారు.**
4. **రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.**

==========================

రాష్ట్రంలో విద్యుత్తు వినియోగదారులకు మేలు చేసేలా తొలిసారి ట్రూడౌన్ పేరుతో విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఈ నిర్ణయంతో నవంబర్ నుంచి యూనిట్‌కు 13 పైసల చొప్పున విద్యుత్తు ఛార్జీలు తగ్గుతాయని ముఖ్యమంత్రి సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ట్రూడౌన్ ద్వారా ప్రజలకు923 కోట్ల రూపాయల మేర భారం తగ్గిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో క్లీన్ ఎనర్జీ విధానం ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత చౌకగా విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు.

--------------------------

రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద రేపు 63 లక్షల 50 వేల 765 లక్షల మందికి పింఛన్ల పంపిణీకిగాను ప్రభుత్వం 2 వేల 745 కోట్ల రూపాయలను విడుదల చేసిందని గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వితంతువులకు ఇచ్చే స్పౌజ్ పింఛన్ల కింద కొత్తగా 10 వేల 578 మందికి పింఛన్లు మంజూరయ్యాయని చెప్పారు.

మరోవైపు పింఛన్ల పంపిణీలో భాగంగా విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రేపు పాల్గొంటారని మంత్రి తెలియజేశారు.

--------------------------

పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కొండెపి నియోజకవర్గంలోని తూర్పునాయుడుపాలెంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు మంత్రి ఈ రోజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

..వాయిస్..27 సెకన్లు

---------------------------

రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా దక్షిణ కొరియాలో రాష్ట్ర మంత్రుల బృందం పర్యటన కొనసాగుతోంది. దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో రాష్ట్ర మంత్రులు పి. నారాయణ, బి.సి జనార్దన్ రెడ్డి పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా మంత్రుల బృందం ఈరోజు కియా కార్ల పరిశ్రమను సందర్శించి ఆ సంస్థ ప్రతినిధులతో సమావేశమైయ్యారు. గ్లోబల్ మార్కెట్‌లో కియా కార్ల అమ్మకాలు, రాష్ట్రంలో కియా యూనిట్‌కు ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ప్లాంట్ విస్తరణ వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను మంత్రులు వివరించారు.

---------------------------

ప్రజాసేవ, సుపరిపాలనకు ప్రాధాన్యమిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కృషి చేస్తోంది. "సేవా పర్వ్" పేరుతో ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. జాతీయ విద్యా విధానం 2020 ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆధునిక, సమ్మిళిత భవిష్యత్తు కోసం దేశ విద్యా వ్యవస్థను ఎలా సన్నద్ధం చేస్తుందో ఈరోజు తెలుసుకుందాం.

వాయిస్ ఓవర్ (01 : 34)

---------------------------

తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఈ ఉదయం బద్రి నారాయణుడి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై మలయప్ప స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఈ మధ్యాహ్నం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి వారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ రోజు రాత్రి 7 గంటల నుంచి చంద్రప్రభ వాహనసేవ జరగనుంది.

---------------------------

రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి నిన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 76 వేల 703 కార్డులను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ స్థానికంగా అక్కడ నుంచే రేషన్ పొందవచ్చని మంత్రి తెలుపుతూ.

వాయిస్ 25 సెకన్లు

---------------------------

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వస్తు సేవల పన్ను – జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలను తెలియజేస్తూ తిరుపతిలో జీఎస్టీ కార్యాలయ సిబ్బంది ఈరోజు అవగాహన ర్యాలీ నిర్వహించారు. తిరుపతి నగరంలోని గాంధీరోడ్డు నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకు అవగాహనా ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా జిఎస్టి అదనపు కమిషనర్ కె. నాగేంద్ర మాట్లాడుతూ, "సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్" పేరుతో నెలరోజుల పాటు అవగాహనా ర్యాలీలను నిర్వహించనున్నామని  తెలిపారు.

---------------------------

'పరిశుభ్రమైన భారతదేశం'ను సృష్టించే దార్శనికతతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2014 అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా స్వచ్ఛ భారత్ మిషన్‌ను ఒక జాతీయ ఉద్యమంగా ప్రారంభించారు. స్వచ్ఛ భారత్ అభియాన్‌లో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేందుకు ఈనెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు పక్షం రోజుల పాటు 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయి. ఈ ఏడాది 'స్వచ్ఛోత్సవ్' ఇతివృత్తంతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

---------------------------

ఉత్తరాంధ్ర దాని పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో కోస్తాంధ్ర జిల్లాల్లో రానున్న రెండు రోజుల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతారవరణ శాఖ అధికారి ఎమ్.వెంకట్రావు తెలియజేస్తూ,

..వాయిస్.. 27 సెకన్లు

======================